వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

కోటగిరి, ఏప్రిల్ 6 : ఎండ తీవ్రత పెరిగినందున వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ పొతంగల్ పీహెచ్‌సీ విస్తీర్ణ అధికారి గోవర్ధన్ అన్నారు. పొతంగల్ మండలం కొడిచెర్లలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వడదెబ్బపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శోభారాణి, అంగన్‌వాడీ టీచర్ సాయమ్మ, ఆశ కార్యకర్త లింగమణి, హెడ్‌మాస్టర్ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

ఇందల్వాయి, ఏప్రిల్ 6 : సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకులో ఎస్సై మనోజ్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు సైబర్‌నేరాలపై ఇందల్వాయి పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనందున ధాన్యం డబ్బులు వేస్తామని, రైతులకు సైబర్ మోసగాళ్లు ఓటీపీ చెప్పమని ఫేక్ ఫోన్ కాల్స్ చేసే అవకాశాలు ఉన్నాయని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు అకౌంట్ నంబర్, ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. సైబర్‌మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది నవీన్, ప్రకాశ్ నాయక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కోటి తలంబ్రాల దీక్ష

తలంబ్రాల దీక్షలో పాల్గొన్న మహిళలు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 6 : నగరంలోని కోటగల్లీలో ఉన్న హనుమాన్ ఆలయంలో కోటి తలంబ్రాల దీక్షను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గజ్వేల్ శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజ్ ఆధ్వర్యంలో కొనసాగింది. శ్రీరాముల వారి కల్యాణానికి 150 కిలోల గోటితో ఒలిచిన తలంబ్రాలను 200 మంది మహిళా భక్తులతో తయారు చేయించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా లక్ష మందితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయం రామనామస్మరణతో మార్మోగింది.

ట్రాఫిక్ సిబ్బందికి మెడిసిన్స్ అందజేత

మెడిసిన్స్ అందజేస్తున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ కోటేశ్వరరావు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 6 : నిజామాబాద్ ట్రాఫిక్ సిబ్బందికి జేమ్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ మందులను అడిషనల్ డీసీపీ అడ్మిన్ కోటేశ్వరరావు పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో శనివారం అందజేశారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా హోమియోపతి మెడిసిన్స్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు, ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ దేవిదాస్, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్, హోమియోపతి డాక్టర్ గోపీకృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

8న 'ఉగాది కోకిలల ధూంధాం'

ఖిల్లీవాడి, ఏప్రిల్ 6 : హరిదా రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం, ఇందూరు యువత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8న 'ఉగాది కోకిలల ధూంధాం' నిర్వహించనున్నట్లు హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. పచ్చడి వితరణ, కవి సమ్మేళనం, కవి సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. కవులు, కవయిత్రులు సామాజిక చైతన్యం కలిగించే కవితలతో హాజరుకావాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రెంజల్, ఏప్రిల్ 6: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం చిన్నయ్య సూచించారు. రెంజల్ అంబేద్కర్‌నగర్, బోర్గాం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. గ్రామ కార్యదర్శులు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రుద్రూర్, ఏప్రిల్ 6 : మండలంలోని రాయికూర్ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ యువకుడిని రాయికూర్ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనాస్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. యువకుడి వివరాలు తెలియరాలేదని.. మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ దవాఖానకు తరలించి, విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అన్ని గ్రామాలకూ మిషన్ భగీరథ నీరు అందాలి

మట్టయ్యఫారంలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్



కోటగిరి ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న డీఎల్పీవో సాయిబాబా

■ అదనపు కలెక్టర్ అంకిత్

నవీపేట, ఏప్రిల్ 6: అన్ని గ్రామాలకూ మిషన్ భగీరథ నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. నవీపేట మండలంలోని మట్టయ్యఫారం, మద్దేపల్లి, నవీపేట గ్రామాల్లో స్థానిక అధికారులతో శనివారం పర్యటించి తాగునీటి సమస్యపై ఆరా తీశారు. గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాముకు సూచించారు. మండలంలోని 32 గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ ఏఈ శ్రావణ్‌ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి మల్లికార్జున్, మండల అభివృద్ధి అధికారి నాగనాథ్, ఎంఈవో గణేశ్‌రావు, ఎంపీవో రామకృష్ణ, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

■ పంచాయతీ కార్యదర్శులతో అధికారుల సమావేశాలు

కమ్మర్‌పల్లి/ ఏర్గట్ల/ బోధన్ రూరల్/ ఎడపల్లి/ రెంజల్/ కోటగిరి/ రుద్రూర్/ ధర్పల్లి/ మోస్రా (చందూర్), ఏప్రిల్ 6 : ఎండలు తీవ్రంగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులు సూచించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో అధికారులు పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ప్రత్యేకాధికారి సాయాగౌడ్ పర్యటించి తాగునీటి సమస్యలను పరిశీలించి ఎంపీడీవో రాజా శ్రీనివాస్‌కు పలు సూచనలు చేశారు. ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్, దొంచందలో తాగునీటి ట్యాంకులను డీఎల్పీవో శివకృష్ణ పరిశీలించి, పంచాయతీ కార్యర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండా, ఊట్‌పల్లి, అమ్దాపూర్‌లో వాటర్ ట్యాంకులను బోధన్ మండల ప్రత్యేకాధికారి ఉదయ్‌కుమార్ పరిశీలించారు. ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీ ఫారం, ధర్మారం గ్రామాలను మండల స్పెషల్ ఆఫీసర్ నందకుమారి సందర్శించి తాగునీటి సమస్యలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో గోపాలకృష్ణతో కలిసి సమావేశం ఏర్పాటుచేశారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో జేడీఏ, మండల ప్రత్యేక అధికారి వాజిద్‌హుస్సేన్ సమావేశం నిర్వహించారు.

కోటగిరి మండల ప్రజాపరిషత్ సమావేశపు హాలులో బోధన్ డీఎల్పీవో సాయిబాబా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్‌లో తాగునీటి ట్యాంకర్‌ను ఎంపీడీవో సురేశ్‌బాబు పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ధర్పల్లి మండలంలోని మద్దుల్ తండా, వాడి గ్రామాల్లో డీఎల్పీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ ఎంపీడీవో బాలకృష్ణ, మిషన్ భగీరథ ఏఈ దామోదర్‌తో కలిసి శనివారం పర్యటించారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మోస్రా మండలంలో ప్రత్యేక అధికారి రమేశ్.. పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

ఏర్గట్ల/మోర్తాడ్, ఏప్రిల్ 6: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం కమ్మర్‌పల్లిలోని లలితా గార్డెన్స్‌లో నిర్వహించనున్న పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళం కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తరలిరావాలని మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి కోరారు. ఏర్గట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కార్యాలయంలో వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. మోర్తాడ్ శివారులోని లలితా గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ హాజరవుతున్నారని ఆ పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, ఏప్రిల్ 6: పట్టణంలోని శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి మై చాంప్స్ ఇండియా ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామ్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ల్యాప్‌ట్యాప్, ట్యాబ్‌తోపాటు ప్రశంసా ప్రతాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

● బోధన్‌లో వోపీవోలకు సూచనలు చేసిన అధికారులు

బోధన్‌లో శిక్షణకు హాజరైన వోపీవోలు

శక్కర్‌నగర్/ఏర్గట్ల/బాల్కొండ/రుద్రూర్/ధర్పల్లి, ఏప్రిల్ 6: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించే అదర్ పోలింగ్ ఆఫీసర్స్ (వోపీవో)లు ఎన్నికల నియమావళి, నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. వచ్చేనెల 13న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోధన్ డివిజన్‌లో విధులు నిర్వహించనున్న వోపీవోలకు శనివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఎడపల్లి ఎంపీడీవో, డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్ జి.గోపాలకృష్ణ మాట్లాడుతూ అధికారులు ఎన్నికలకు ఒకరోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు ఉదయం ఏడుగంటలకు హాజరు కావాలని, వారికి కేటాయించి పోలింగ్ కేంద్రం ఉత్తర్వులను తీసుకుని సంబంధిత పోలింగ్ కేంద్రం ప్రిసైడింగ్ అధికారిని కలవాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారికి పూర్తిగా సహకరించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రంలో పావుగంట ముందుగా ప్రిసైడింగ్ అధికారితో వెళ్లి మాక్ పోలింగ్‌కు సహకరించాలని సూచించారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ యూసుఫ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వోపీవోలకు శిక్షణ ఇచ్చారు. ట్రైనర్ ప్రభాకర్‌తోపాటు, తహసీల్దార్, ఎంపీడీవో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీవో శివచరణ్, గ్రామస్థాయి ఆధికారులు పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 128 మంది వోపీవోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ్‌రెడ్డి తెలిపారు. ఎంఈవో రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ వేల్పూర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. రుద్రూర్ మండలకేంద్రంలోని సమీకృత భవనంలో ఓపీవోలకు తహసీల్దార్ వెంకటేశం అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులను పక్కాగా చేపట్టాలని, ఎలాంటి తప్పులు, అక్రమాలల తావు లేకుండా చూసుకోవాలన్నారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల విధులపై తహసీల్దార్ మాలతి, ఎన్నికల రిసోర్స్‌పర్సన్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 6: మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన తీరెడి భూమేశ్వర్ విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామ శివారులోని తన పొలానికి వెళ్లి నీరు పారించేందుకు మోటారు స్టార్ట్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడి కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

బోధన్‌లో గుర్తు తెలియని వ్యక్తి..

శక్కర్‌నగర్, ఏప్రిల్ 6: బోధన్ పట్టణంలోని పంచవటి సూపర్‌మార్ట్ ఎదుట గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని బోధన్ జిల్లా ప్రభుత్వ దవాఖానలోని పోస్ట్‌మార్టం గదిలో భద్రపరిచారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 30 ఏండ్ల వయస్సు ఉంటుందని, వడదెబ్బ కారణంగా మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం వద్ద ఆధారాలు లభించలేదని పట్టణ సీఐ వీరయ్య వెల్లడించారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే పరిశీలించాలని ఆయన సూచించారు.

చెరువులో పడి మరొకరు..

నవీపేట, ఏప్రిల్ 6: అనంతగిరి గ్రామానికి చెందిన సావెల్(57) అనే వ్యక్తి మండలంలోని ధర్మాపూర్ చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ శనివారం తెలిపారు. మృతుడు రెండేండ్ల నుంచి మతిస్థిమితం లేక తిరుగుతున్నాడు. శనివారం ధర్మాపూర్ వైపు వచ్చి సమీప చెరువులో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి చెరువులో పడి మృతి చెందాడు. మృతుడి కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలి

గ్రామపంచాయతీలో ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

బాల్కొండ, ఏప్రిల్ 6: మండల కేంద్రంలోని భవానీనగర్‌లో కబ్జాకు గురైన 10 శాతం జీపీ స్థలాన్ని కాపాడాలని కోరుతూ ఆ కాలనీవాసులు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. గతంలో సర్వే నంబర్ 1402లో అల్జాపూర్ రామేశ్వర్ లేఅవుట్ చేసి వదిలిన 1000 గజాల స్థలాన్ని కొందరు కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ స్థలాన్ని కొనుగోలు చేసిన వ్యక్తి కోర్టు ఆర్డర్ తెచ్చుకున్నాడు. దీనిని వ్యతిరేకించిన కాలనీవాసులు ఆందోళనకు దిగారు. నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

స్థలాన్ని పరిశీలించిన డీఎల్‌పీవో

కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కబ్జా స్థలాన్ని డీఎల్‌పీవో శివకృష్ణ పరిశీలించారు. స్థల వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున ఎవరూ నిర్మాణం చేపట్టరాదని సూచించారు. ఇరు పార్టీలకు నోటీసులు ఇచ్చి, సర్వే చేయాలని ఈవో రజనీకాంత్‌రెడ్డిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో వెంకటేశ్వర్లు, కాలనీవాసులు ఉన్నారు.

బాల సాహిత్య వేదిక ఏర్పాటు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 6 : ప్రముఖ కవి, ఉపాధ్యాయులు కాసర్ల నరేశ్‌రావు.. బాల సాహిత్య వేదికను శనివారం ఏర్పాటు చేశారు. నగరంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. వేసవిలో శిక్షణ శిబిరాలు నిర్వహించి, తెలుగు వ్యాకరణంపై అవగాహన, మాతృభాషను విస్తృత పర్చడం, విద్యార్థులతో కవితలు, రచనలు తయారుచేయించి ప్రోత్సహించనున్నట్లు వివరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కాసర్ల నరేశ్‌రావు, ప్రధానకార్యదర్శిగా ప్రవీణ్‌శర్మ, ఉపాధ్యక్షులుగా దారం గంగాధర్, వసంత, లక్ష్మణ్, గంట్యాల ప్రసాద్, మహిళా కార్యదర్శిగా శారదాహన్మాండ్లు, కోశాధికారిగా శ్రీనివాస్‌గుప్తా, కార్యవర్గ సభ్యులుగా శ్రీమన్నారాయణచారి, ప్రణవి తదితరులను ఎన్నుకున్నారు.

గుండారం పాఠశాలలో ఉగాది బాలకవి సమ్మేళనం

బహుమతులతో విద్యార్థినులు

సారంగాపూర్, ఏప్రిల్ 6 : ఉగాదిని పురస్కరించుకొని రూరల్ మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలలో ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో బాలకవి సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 25 మంది విద్యార్థినులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ కవితలను వినిపించారు. పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించిన వేదిక జిల్లా అధ్యక్షుడు కాసర్ల నరేశ్‌రావును హెచ్ఎం అమర్‌నాథ్, ఉపాధ్యాయులు అభినందించారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులకు హెచ్ఎం పుస్తకాలను బహుమతిగా అందజేశారు. అంతర్జాతీయ కథసదస్సులో పాల్గొన్న విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వేదిక సభ్యులు డాక్టర్ వారె దస్తగిరి, ఉపాధ్యాయులు ఎం.శ్రీపాద్, గిరిధర్, ఆరోగ్యరాజ్, వినోద్‌కుమార్, నాందేవ్, పుష్పలత, మోనీశ్ పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

పంచాగాన్ని ఆవిష్కరిస్తున్న బాసర ఈవో, అర్చకులు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 6 : జిల్లాకేంద్రానికి చెందిన పంచాగకర్త ప్రశాంత్ జోషి రచించిన క్రోధినామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బాసర సరస్వతీ ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఆలయ ఈవో విజయరామారావు, ప్రధానార్చకుడు సంజీవ్‌రావు పంచాగాన్ని ఆవిష్కరించారు. 14 ఏండ్లుగా ప్రశాంత్ జోషి పంచాంగం రాయడంపై అభినందించారు.

సంక్షిప్తంగా..

● **నర్సరీ, పల్లెప్రకృతి వనం పరిశీలన -** కోటగిరి, ఏప్రిల్ 6 : పొతంగల్ మండలంలోని హంగర్గాఫారంలో బోధన్ డీఎల్పీవో సాయిబాబా శనివారం పర్యటించారు. గ్రామంలోని కంపోస్టుషెడ్డు, నర్సరీ, పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించి, నిర్వహణ బాగుందని పంచాయతీ కార్యదర్శి నిర్మలను అభినందించారు. ఆయన వెంట కోటగిరి ఎంపీవో మారుతి ఉన్నారు.

● **ఆదర్శ పాఠశాల విద్యార్థుల 'విజ్ఞానయాత్ర' -** ధర్పల్లి, ఏప్రిల్ 6 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు బయల్దేరారు. ప్రిన్సిపాల్ రాజేందర్ సాహెబ్ మాట్లాడుతూ.. పీఎంశ్రీ కింద పాఠశాల ఎంపికైందని, ఇందులో భాగంగా 6 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులను పోచంపాడ్ డ్యామ్‌కు తీసుకెళ్లినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు సత్యనారాయణ, రాజ్‌కుమార్, గణేశ్, రాజు, సవిత, దీప్తి, రాధిక, వర్ష, విద్యార్థులు పాల్గొన్నారు.

● **పరీక్ష సామగ్రి పంపిణీ -** ఇందల్వాయి, ఏప్రిల్ 6 : మండలంలోని ఎల్లారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో జై శ్రీరామ్, జై గోమాత, శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 130 మంది విద్యార్థులకు పరీక్షల సామగ్రి, బిస్కెట్ ప్యాకెట్లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామ్మోహన్. శ్రీనివాస్, బాలశేఖర్, రాజశేఖర్, రజనీకాంత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

● **విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ-** మాక్లూర్, ఏప్రిల్ 6: మండలంలోని గుంజిలి గ్రామానికి చెందిన జీపీ కారోబార్ శంకర్ గతేడాది ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం ఆయన జయంతి సందర్భంగా కుమారులు బన్ను, ప్రసాద్, తమ్ముడు నగేశ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100 మందికి పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు గోపు రంజిత్, మహేశ్, సహీమ్, ప్రణయ్, రాజు, పవన్, తాజా మాజీ సర్పంచ్ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **రోడ్లపై ధాన్యం ఆరబెడితే కేసులు తప్పవు -** జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 6 : 44వ నంబర్ జాతీయ రహదారితో పాటు రోడ్లపై ధాన్యం ఆరబెడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తిరుపతి శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టి వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని కోరారు. రైతులు పోలీసులకు సహకరించాలని కోరారు.

● **పేకాటాడుతున్న నలుగురి అరెస్ట్ -** భీమ్‌గల్, ఏప్రిల్ 6: మండలంలోని మెండోరా గ్రామ శివారులో ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం పేకాటాడుతున్న నలుగురుని పట్టుకున్నామని పోలీసులు శనివారం తెలిపారు. 8 మంది పేకాటాడుతుండగా నలుగురు పట్టుబడ్డారని, వారి వద్ద నుంచి రూ.9,290 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మిగిలిన నలుగురు పారిపోయారని పేర్కొన్నారు.

● **ఘనంగా ఆవిర్భావ వేడుకలు-** ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్6: ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో శనివారం బీజేపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు.

● **108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం-** ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్6: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామానికి చెందిన గర్భిణి గంగామణి శనివారం 108 అంబులెన్స్‌లో మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం కోసం ఆమెను జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. అంబులెన్సును పక్కకు నిలిపి 108 సిబ్బంది గణేశ్, తరుమలేశ్ ప్రసవం చేశారు. అనంతరం తల్లీబిడ్డను ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

చట్టాలపై అవగాహన

శక్కర్‌నగర్, ఏప్రిల్ 6: బోధన్ పట్టణంలోని న్యాయస్థానంలో శనివారం పోలీసులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి . అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్నాటి సమ్మయ్య, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యాంరావు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. బోధన్ పట్టణ, రూరల్ సీఐ, రుద్రూర్ సీఐలు ఎస్. వీరయ్య, కోల నరేశ్, జయేశ్‌రెడ్డి, బోధన్ ఎక్సైజ్ ఎస్సై జలీలుద్దీన్, ఎస్సైలు వంశీ కృష్ణారెడ్డి, అప్పారావు, ఈ.సాయన్న, బి.కృష్ణ కు